గుంతలున్నాయి జాగ్రత్త..!

- నగరంలో అధ్వానంగా ప్రధాన, అంతర్గత రోడ్లు
- పనులు పూర్తయినా తీయని బారికేడ్లు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం


రోడ్డుపై అలాగే ఉంచిన బారికేడ్లు


గట్టయ్య సెంటర్ నుంచి సరిత క్లినిక్ వైపు వెళ్తున్న రోడ్డుపై ఏర్పడిన గుంత

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ప్రధాన రోడ్డుపై గుంతలు భయపెడుతున్నాయి. రోడ్ల విస్తరణ జరిగినా కొన్ని రోడ్ల దుస్థితి మాత్రం మారడం లేదు. చిన్న చిన్న మరమ్మతులు నిర్వహించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పలు కూడళ్లకు వెళ్లే ప్రధాన రహదారులపై రద్దీ విపరీతంగా ఉంటుంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఈ గుంతల్లో నీరు చేరితే మరింత ప్రమాదం సంభవించే అవకాశం ఉంది.

నగర అభివృద్ధి చెందుతున్నా..

ఖమ్మం నగరం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నా రోడ్ల విషయంలో వెనకబడి ఉందన్న ఆరోపణలున్నారు. రోడ్ల నిర్వహణ సక్రమంగా ఉండకపోవడంతో అక్కడక్కడ పడిన గుంతలు రోజులు గడిచే కొద్దీ పెద్దగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ప్రతీరోజు వేల సంఖ్యలో వాహనాలు ఆయా రహదారుల గుండా తిరుగుతుంటాయి. ఈ క్రమంలో ఏమైనా ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయి.

పనుల కోసం తవ్వి..

నగరంలో ప్రధానంగా మిషన్ భగీరథ పైపులైన్, ఇతర పనుల నిమిత్తం కాంట్రాక్టర్లు రోడ్డుపై గుంతలు తవ్వేస్తున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ కోసం రోడ్డు పక్కన, ఒక్కోసారి రోడ్డు మధ్య భాగంలోనూ పైపులైన్ కోసం తవ్వుతున్నారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత తూతూ మంత్రంగా మట్టి వేయడంతో గుంతలు పూర్తిగా పూడటం లేదు. కొన్ని రోజులకు మట్టి పోయి రోడ్డుపై గుంతలు తేలుతున్నాయి. ఇవి వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. పనులు పూర్తి చేసిన ప్రాంతాల్లో కూడా అక్కడ పోసిన మట్టి కుప్పలు,రాళ్లు సరి చేయకుండా వదిలేస్తున్నారు. బారికేడ్లను రోడ్లపై నుంచి తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

పట్టించుకోని అధికారులు..

రోడ్లపై ఏర్పడిన గుంతలు, ఇతర మరమ్మతులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించడం లేదు. పనులు ముగిసిన తర్వాత పరిశీలించి లోపాలు ఉంటే కాంట్రాక్టర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అధికారులు మాత్రం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రధాన రహదారుల వెంట, రహదారుల మధ్య గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయి.

తీసిన వారే పూడ్చాలి

అభివృద్ధి పనుల కోసం గుంతలు తవ్వడం, రోడ్డును తొలగించడం వంటివి చేస్తున్నారు. అలా తొలగించిన కాంట్రాక్టర్ గుంతలు పూడ్చి, యథాస్థితికి తీసుకురావాల్సిందే. ఎవరైతే అక్కడ పనులు నిర్వహించారో.. అక్కడ పూర్వపు స్థితిలోకి తీసుకురావాల్సిన బాధ్యత కూడా ఆ కాంట్రాక్టర్‌దే.

– కృష్ణాలాల్, ఈఈ, కేఎంసీ

క్లుప్తంగా

ఎమ్మెల్యే సండ్రకు సన్మానం


సండ్రను సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: పీఆర్‌టీయూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.25లక్షలు కేటాయించడంపై సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను పీఆర్‌టీయూ నాయకులు గురువారం ఎన్నెస్పీ క్యాంపులో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. స్థలం కేటాయింపునకు కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ వీపీ గౌతమ్, కేఎంసీ కమిషనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోత్కూరి మధు, ఆర్.రంగరావు, నాయకులు యలమద్ది వెంకటేశ్వర్లు, విజయ్, అమృత్‌కుమార్, కట్టా శేఖర్, పునాటి వెంకటేశ్వర్లు, సతీష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


వైద్య సేవలు అందజేస్తున్న సిబ్బంది

ఖమ్మం మామిళ్లగూడెం/రఘునాథపాలెం: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలో ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు వైద్య పరీక్షలతో పాటు ఉచిత మందుల పంపిణీ చేస్తున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, సభ్యులు సాదినేని జనార్దన్‌రావు, జెల్లా వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, డాక్టర్ వి.విజయలక్ష్మి, హరినాథబాబు, సత్యనారాయణ రెడ్డి, గోవర్ధన్, రిటైర్డు డీఎస్పీ నరసయ్య, బి.వెంకటేశ్వర్లు, ఉపేందర్‌రెడ్డి, టి.జనార్దన్, కృష్ణమూర్తి, శ్రీహరి, కుటుంబరావు, పుల్లారావు, శంకర్‌రావు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను వినియోగించుకోవాలి

కామేపల్లి(కారేపల్లి): ఎన్‌ఏసీ ద్వారా శిక్షణపొందుతున్న సుతారి, పెయింటింగ్ లబ్ధిదారులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌ఏసీ ఆర్‌ఎంఓ బి.నాగేశ్వరచారి అన్నారు. మండలకేంద్రంలో రైతువేదికలో కొనసాగుతున్న శిక్షణాకేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల హాజరుశాతాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. ట్రైనర్ కొండ్రు వెంకటరావు, సుధాకర్, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

బీసీలకు అన్యాయం

నేలకొండపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలపై నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తూ అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు, టీడీపీ నాయకులు పాల్వంచ రామారావు అన్నారు. గురువారం నేలకొండపల్లిలో జరిగిన జేఏసీ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. సంఘం డివిజన్ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా చిట్టోజు రమేష్, టీవి రాజుతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి
వినోద	నాయకుడు
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	మిషన్ ఇంపాసిబుల్ (తెలుగు)
శ్రీనివాస	మహావీరుడు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	106	బచ్చలికూర	4
వంకాయ	36		10
బెండకాయ	30	పాలకూర	3
పచ్చిమిర్చి	80		10
కాకర	70	చుక్కకూర	3
సొరకాయ	20		10
బీర	46	తోటకూర	4
దొండ	20		10
పొట్లకాయ	60	గోంగూర	2
చిక్కుడు	60		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	4
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	50	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	86	-ఖమ్మం వ్యవసాయం	

'వాయిస్ ఫర్ గర్ల్స్'తో బంగారు భవిష్యత్


మాట్లాడుతున్న తిరుమలరావు

ఖమ్మంరూరల్: కౌమార దశలోని ఆడపిల్లలకు స్వీయ రక్షణ, ఆరోగ్య భద్రత సమాచారం, జీవన నైపుణ్యాలు, జీవన హక్కులను తెలిపే వాయిస్ ఫర్ గర్ల్స్ వారు ఇచ్చిన శిక్షణ బాలికల బంగారు భవిష్యత్‌కు ఉపయోగపడుతుందని గిరిజనాభివృద్ధి జిల్లా సహాయ అధికారి తిరుమలరావు అన్నారు. గురువారం మండలంలోని గొల్లగూడెంలోని ఆశ్రమ పాఠశాలలో జరిగిన దిశ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రాములు, హెచ్‌డబ్ల్యూ రమాకుమారి, మాధురి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అఖిల, పీడీ శంకర్, ప్రసాద్, శ్యామ్, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం'


కూసుమంచి: మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కూసుమంచి: రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, లక్ష రుణమాఫీ చేస్తామంటూ గారడీ మాటలతో సీఎం కేసీఆర్ రైతులను నట్టేట ముంచారని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం కూసుమంచిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్‌ను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, కాంగ్రెస్ హయాంలోనే రైతులు రాజుగా బతికారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, ఎండీ హఫీజుద్దీన్, బొల్లికొండ శ్రీనివాసరావు, బండ్ల సోమిరెడ్డి, నాగిరెడ్డి రమేష్‌రెడ్డి, అంజనీ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దాడులకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లెపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడి వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని జల్లెపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దాడిపై పోలీసులు ఇంతవరకు కేసు నమోదు చేయలేదని, చర్య తీసుకోకపోతే ఆందోళన చేస్తామన్నారు. ఉన్నం రాజశేఖర్ బచ్చోడు ఎంపీటీసీ పాప్యానాయక్, పోట్ల కిరణ్, ఉపేందర్, రేక ముత్తయ్య, మదార్, శంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు పంపిణీ


ఖమ్మంరూరల్: ఆర్థికసాయం అందజేస్తున్న విజయమ్మ

ఖమ్మంరూరల్: మండలంలోని రాజీవ్‌గృహకల్ప పోలేపల్లి, పల్లెగూడెం, గోళ్లపాడు, ఊటవాగుతండాలలో అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు కందాళ ఫౌండేషన్ ద్వారా కందాళ విజయమ్మ గురువారం ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన 17 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 10వేలు చొప్పున రూ.1.70 లక్షలు ఆర్థిక సాయం చేశారు. ఎంపీపీ బెల్లం ఉమ, సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, ఏదులాపురం సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, ముత్యం కృష్ణారావు, వెంకటేశ్వరరావు, గూడా సంజీవరెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు లంచ్‌బాక్సులు..

ఖమ్మంగాంధీచౌక్/ ఖమ్మం మయూరిసెంటర్: నగరంలోని 49వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు మాజీ మేనేజర్ కోసూరి ప్రసాద్ మామిళ్లగూడెంలోని ఆయన స్వగృహంలో లంచ్‌బాక్సులు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు బీజీ క్లైమెంట్, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వనం కృష్ణవేణి, సుడా డైరెక్టర్ మాటూరి లక్ష్మీనారాయణ, సమైక్య బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మంత్రిప్రగడ జగన్మోహన్‌రావు, కరణం నియోగి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పలివెల సుబ్బారావు, ఏఐటీయూసీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడికి పరామర్శ

కూసుమంచి: మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణా ఉద్యమకారుడు చిన్నం సంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా గురువారం ఆయన్ని సహచర ఉద్యమకారులు పరామర్శించారు. సంగయ్యకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్‌రావు, లింగయ్య, కూరపాటి కృష్ణమూర్తి, రాజేష్ నాయక్, రామారావు, వెంకన్న, భిక్షమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజలను వేధించొద్దు..

ఖమ్మంమయూరిసెంటర్: జీఓ 59 పేద, మధ్య తరగతి ప్రజలకు శాపంగా మారిందని, జీఓతో వేధించొద్దని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం కోరారు. జీవో 59తో ప్రజలపై ఇలాంటి భారాలు మోపావద్దని కోరుతూ పార్టీ నాయకులు కలెక్టర్ వి.పి.గౌతమ్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాంబశివరెడ్డి, శశిధర్, సైదా, చానా, భద్రం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


బుట్టలతో వెళ్తున్న మహిళలు..

'సీత్లా' వేడుకలు

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాలో గిరిజనులు ఆరాధ్య పండుగ అయిన సీత్లాభవాని మాత పండుగను గురువారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి పెంచిన గోధుమగడ్డిని పట్టుకుని గిరిజనులు అమ్మవారికి సమర్పించారు. పండుగ సందర్భంగా ఆటపాటలతో సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో మెగా రిక్రూట్‌మెంట్


నియామకపత్రం అందజేస్తున్న చైర్మన్ కృష్ణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో కాగ్నిజెంట్ కంపెనీ నిర్వహించిన మెగా రిక్రూట్‌మెంట్‌లో 42మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికై నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈమేరకు గురువారం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు ఏవీవీ శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, సుభాష్ చందర్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సభ్యత్వాలు అందజేత


సభ్యత్వాలు అందజేస్తున్న అఫ్జల్‌హసన్

ఖమ్మం సహకారనగర్: ద న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సర్వే అండ్ రికార్డ్స్, ఐటీఐ ఫోరం, ఆయుష్‌శాఖల ఉద్యోగులకు సభ్యత్వాలను అందించినట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్‌హసన్ తెలిపారు. గురువారం టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాలులో వివిధ శాఖల ఉద్యోగులకు సభ్యత్వాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పాత సొసైటీ అధ్యక్షులు ఉద్యోగులను ఇంకా మభ్య పెడుతుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్, నందగిరి శ్రీను, జీఎస్ ప్రసాదరావు, నీరుకొండ చంద్రశేఖర్, చుంచు వీరనారాయణ, మజీద్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ అధికారి కొండపల్లి శ్రీరామ్ ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల స్వీప్ బాధ్యులు పి.కృష్ణవేణి, ఐక్యుఏసీ బాధ్యులు రాకేష శ్రీరామ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



రఘునాథపాలెం: మండలపరిధిలోని కామంచికల్ గ్రామ పరిధిలోని పాటివారిగూడెంలో లో ఓల్టేజీ సమస్య పరిష్కరించేందుకు గురువారం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ఏర్పాటు చేశారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, వార్డు మెంబర్ కృష్ణ, జయరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'డబుల్' నిర్మాణం శరవేగంగా పూర్తిచేయాలి

- అల్లీపురం, వైఎస్సార్ నగర్‌లో పరిశీలించిన కలెక్టర్ గౌతమ్


సూచనలు చేస్తున్న కలెక్టర్ గౌతమ్

ఖమ్మంఅర్బన్: డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేయించాలని.. తద్వారా లబ్ధిదారులకు కేటాయించవచ్చని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ అల్లీపురం, 8వ డివిజన్ వైఎస్సార్ నగర్‌లో నిర్మిస్తున్న డబల్ బెడ్‌రూం ఇళ్ల పనులను గురువారం ఆయన తనిఖీ చేశారు. అల్లీపురంలో ఎనిమిది బ్లాక్‌ల్లో 192 గృహాలను జీ ప్లస్ 2 పద్ధతిలో నిర్మిస్తుండగా బ్లాక్‌ల వారీగా పూర్తిచేయాలని తెలిపారు. అలాగే, వైఎస్సార్ నగర్‌లో నాలుగు బ్లాకుల్లో జీ ప్లస్ 2 పద్ధతిలో 96 గృహాలు నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు. పనులు త్వరగా పూర్తిచేస్తే బిల్లులు అందుతాయని కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. పనుల్లో రోజువారీ పురోగతి ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ గౌతమ్.. వైఎస్సార్ నగర్‌లోని బస్తీ దవాఖానాను తనిఖీ చేసి సేవలపై ఆరా తీశారు. అలాగే, ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పర్చుకుని క్రమబద్ధీకరణ కోసం జీఓలు 58, 59ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కల్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఆర్ అండ్ బీ ఈఈ శ్యాంప్రసాద్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు, డాక్టర్ మౌర్య, తహసీల్దార్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు తగిన గౌరవం..


నేలకొండపల్లి: పీర్ల సావిడిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి: ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పీర్ల సావిడిని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కూసుమంచి: కూసుమంచి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి రూ.40 లక్షల విరాళం ఇదివరకు ప్రకటించగా గురువారం రూ.10 లక్షలను అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్పంచ్ చెన్నా మోహన్, మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులు నాగిరెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులకు ఈ నగదును అందజేశారు

వెదజల్లే పద్ధతిలో సాగు చేసుకోవాలి


రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ విజయచంద్ర

తిరుమలాయపాలెం: వరి సాగుచేసే రైతులు తక్కువ కాల పరిమితి ఉన్న రకాలను, వెదజల్లే పద్ధతుల్లో సాగుచేసుకోవాలని ఏడీఏ విజయచంద్ర అన్నారు. మండలంలోని తాళ్లచెరువులో పంటల నమోదు కార్యక్రమాన్ని కూసుమంచి ఏడీఏ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పచ్చిరొట్ట, పత్తి పంటలను పరిశీలించారు. మొలకెత్తని పాదుల్లో పత్తి విత్తనాలు నాటుకోవాలని ప్రస్తుతం వాతావరణ అనుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.సీతారాంరెడ్డి, ఏఈఓ రచన తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తో తస్మాత్ జాగ్రత్త'


ఖమ్మంమయూరిసెంటర్: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కూసుమంచి: సబ్ స్టేషన్ ఎదుట నిరసన..

ఖమ్మంమయూరిసెంటర్: కాంగ్రెస్ పార్టీ అంటేనే చిమ్మచీకటి అనే విషయాన్ని మరోసారి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు గుర్తు చేసే ప్రయత్నం చేశారని, ఆ పార్టీపై రైతులు జాగ్రత్తగా ఉండాలని బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. రైతులకు అందజేస్తున్న ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఖండనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్డు వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆర్‌జేసీ కృష్ణ, నాగచంద్రారెడ్డి, పగడాల నాగరాజులు మాట్లాడుతూ... రైతులను ప్రోత్సహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతులను అవహేళన చేస్తూ రేవంత్‌రెడ్డి మాట్లాడటం కాంగ్రెస్‌కు రైతులపై ఉన్న చిత్తశుద్ధి తెలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, మందడపు లక్ష్మి, దండ జ్యోతిరెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, షేక్ మక్బూల్, కూరాకుల వలరాజు, సుడా డైరెక్టర్లు దొంగల తిరుపతిరావు, దేవ భక్తుని కిషోర్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగరు భాస్కర్, మహిళ నగర అధ్యక్షులు తన్నీరు శోభారాణి, నగర ప్రచార కార్యదర్శి షకీనా తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కూసుమంచిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు వేముల వీరయ్య మాట్లాడగా నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ పాటించాలి


హరిత భారత్ కార్యక్రమంలో యాజమాన్యం, విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: పర్యావరణ పరిరక్షణ పాటించాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు. నగరంలోని మమత రోడ్‌లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో హరితభారత్‌లో భాగంగా గురువారం పర్యావరణం–పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, ప్రిన్సిపాల్స్ టీఎల్ఎన్ శర్మ, రాజ్‌కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణరెడ్డి, సురేష్, డీన్స్, కెవీఆర్, రాజశేఖర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం భయానకం..!



గణేశ్వరం నుంచి తనికెళ్లకు వెళ్లే ఎన్నెస్పీ బ్రిడ్జి ప్రమాదకరంగా తయారైంది. ఈ బ్రిడ్జి సైడ్ వాల్స్ పడిపోవడంతో బ్రిడ్జిపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు వణుకుతున్నారు. రోడ్డంతా దెబ్బతిని అధ్వానంగా దర్శనమిస్తోంది. రాత్రి సమయాల్లో ఈ బ్రిడ్జిపై ప్రయాణమంటే ఇక అంతే సంగతులు అన్నట్లు ఉందని, ప్రజలకు, ఎటువంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఖమ్మం

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990
వైరా ఐ. రాందాస్ - 98898 81843
రమేష్, ACO - 9059115968
మధిర వీరబాబు - 98498 64638
సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957